ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం
వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం
వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

బులెటిన్ నెం. XXXVI/74/2025

# రాష్ట్ర రైతాంగానికి
# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 17.09.2025 (బుధవారం) నుండి 21.09.2025 (ఆదివారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)
భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

**గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు మరియు చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 27 నుండి 34 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21 నుండి 25 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.**

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు మూడు రోజులలో (ఈరోజు మధ్యాహ్నం 0100 గంటల నుండి 19.09.2025 ఉదయం 0830 గంటల వరకు) రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి మరియు తరువాత రెండు రోజులలో (19.09.2025 ఉదయం 0830 గంటల నుండి 21.09.2025 ఉదయం 0830 గంటల వరకు) రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 27 నుండి 32 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20 నుండి 25 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.**

**హెచ్చరిక:**

మొదటి రోజు: **భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.**

**ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.**

రెండవ రోజు: **భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.**

**ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.**

ముడవ రోజు: **ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.**

నాల్గవ రోజు: **ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.**

ఐదోవ రోజు: **ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.)తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.**

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- ఇప్పటికే భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో పొలం నుండి మురుగు నీటిని వీలైనంత త్వరగా తీసివేయాలి.
- రాబోవు రెండు రోజులలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, రైతులు పొలంలో నుండి మురుగు నీటిని తీసివేయడానికి కాలువలు చేసుకోవాలి.

- రాబోవు రెండు రోజులలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంట పొలాల్లో మందులను పిచికారి చేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలి.
- ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్ష సూచనలున్నందున రైతులు విద్యుత్ స్థంబాలు, విద్యుత్ తీగలు మరియు చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండవలెను. అధే విధంగా రైతులు చెట్ల క్రింద నిలబడరాదు మరియు పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల క్రింద ఉంచరాదు.
- అలుగు భారుతున్న చెరువులలో మట్టి కోతను నివారించడానికి ఇసుకనింపిన సంచులను తాత్కాలిక అడ్డుకట్టలుగా వేసుకోవాలి.
- అలుగు భారుతున్న చెరువులు మరియు కుంటల సమీపంనుండి ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశం వెళ్ళడానికి ప్రయత్నించకండి.
- రోడ్లు/కల్వర్టు/వంతెనలు మొదలగు వాటిపై నీరు పారుతునట్లయితే నడవడం లేదా వాహనం ద్వారా నీటి ప్రవాహం దాటవద్దు.
- కిందపడ్డ విద్యుత్ తీగలను తాకకండి మరియు వాటిని వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వండి.
- రోగాలు కలిగించే అవకాశమున్న కలుషిత నీటిని త్రాగావద్దు. మీకు వీలైతే, స్థానిక సహాయక చర్యలకు స్వచ్ఛందంగా సహాయం చేయండి లేదా మద్దతు ఇవ్వండి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి